జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శనివారం | 19 | ఏప్రిల్, 2025 | పేజీలు 5

# కొండకోడిమ గుట్టపై గుడ్ ఫ్రైడే నిర్వహణ



2 లో

## ఘనంగా సజీవ సిలువమార్గం

కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ - 3లో

# ప్రణాళికాబద్ధంగా ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**౧16వ డివిజన్ లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ప్రణాళికాబద్ధంగా ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ లోటస్ హిల్స్ నందు టియుఎఫ్ఐడిసి నిధులు రూ.100 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని సుంద రంగా తీర్చిదిద్దాలని, క్రమపద్ధతిలో అభివృద్ధి చేయాలని, వివిధ శాఖలు సమన్వయం చేసుకుంటూ ప్లాన్ ప్రకారం అభివృద్ధి జరగా లని అన్నారు. పఖ్ఖమ్మం నగరంలో ఉన్న అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ప్రజల అవసరాల కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు. లోటస్ హిల్స్ నందు డ్రైనేజ్ వ్యవస్థ కు ప్రతిపాదనలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. నది, కాల్వ లపై అక్రమ నిర్మాణాలు, రోడ్డుపై ఏ రకమైన మత ప్రార్థనా మందిరాలు ఉండవద్దని, అట్టి వాటిని ప్రారంభంలోనే అడ్డుకోవాన్నారు. క్రమపద్ధతిలో అభివృద్ధి చేస్తేనే ప్రజలకు ఉపయోగం ఉంటుందని అన్నారు. ఆక్రమణలలో ఎక్కడైనా పేదలు ఉంటే అవసరమైన ఇండ్ల స్థలం, ఇండ్లు, జీవనోపాధికి ప్రభుత్వ పథకాల క్రింద ద్వారా సహాయం అందించాలని అన్నారు. మనం ఆరోగ్యంగా ఉండాలంటే మురికి కాలువలు నీరు నిల్వ ఉండకూడదని, నగరం శుభ్రంగా ఉండాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం – మిగతా 3లో

## భూ భారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం

**భూ సమస్యల పరిష్కారం కోరకు దరఖాస్తులు చేసుకోవాలి**

**గ్రామ సభలను తనిఖీ చేసిన ఇంచార్జ్ కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్**

5 లో



## ఇందిరా డెయిరీ గేదెల కొనుగోలు పారదర్శకంగా జరగాలి

**అదనపు కలెక్టర్ స్థాయి అధికారికి బాధ్యత**

**చెరువులు, పర్యాటక అభివృద్ధి పనులకు వెంటనే టెండర్లు పిలవండి**

**అధికారుల సమీక్ష సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం**



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక మధిర నియోజకవర్గానికి ఇందిర కోపరేటివ్ డెయిరీ ప్రతిష్టాత్మక పథకం, ఈ పథకం కింద కీలకమైన గేదెల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మధిర నియోజకవర్గానికి సంబంధించిన ఇందిరా డెయిరీ, చెరువులు- పర్యాటక రంగం పనుల అభివృద్ధిపై విస్తృతస్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందిరా కో-ఆపరేటివ్ డెయిరీ – మిగతా 3లో

## కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ను కలిసిన రజాక్



**సత్తుపల్లి ఏప్రియల్18(ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని కిష్టారం ఓసి ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీ బాలాజీ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు ను కలిసిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ కిష్టారం ఓసి ఉద్యోగుల పలు సమస్యలపై పిఓ తో శుక్రవారం చర్చించారు. కిష్టారం ఓసి లో మాన్ పవర్ సర్దుబాటు చేయడంతో పాటుగా ముఖ్యంగా టెక్నీషియన్స్,ఫిట్టర్లు, ఎలక్ట్రిషన్లను ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యోగుల పలు సమస్యలు మరియు ఓసి లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని కోరారు. ముఖ్యంగా ఉద్యోగులకు ఏర్పాటుచేసిన క్యాంటీన్, రెస్ట్ హాల్ లో సదుపాయాలు మెరుగుపరచాలని కోరారు. క్యాంటీన్ లో ఉద్యోగులకు త్రాగునీటి సదుపాయం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు సానుకూలంగా స్పందించి, సాధ్యమైనంత తొందరలో సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు తీగల క్రాంతి కుమార్,నాగ ప్రకాష్, నాయకులు హేమంత్, దొంతిమళ్ల శ్రీనివాస్, అఫ్రోజ్, నజీర్,కోటి,మురళి ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉచిత చేతి పంపులు ప్రారంభం

### సిడిప కార్యదర్శి ఏనోష్ కుమార్



**కల్లూరు, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రములో శాంతినగర్, రఘునాథ బంజర,మండాలపాడు గ్రామంలో సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ ఆధ్వర్యంలో ఏర్పటుచేసిన మంచినీటి చేతిపంపులను సిడిప కార్యదర్శి ఏనోస్ కుమార్,వెల్స్ ఫర్ లైఫ్ అధినేత మైకేల్ వైజర్ తో కలసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు సిడిప కార్యదర్శి ఏనోష్ కుమార్ కి తెలియజేయటం జరిగిందని అన్నారు. ప్రజలు త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిన వెంటనే స్పందించి సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ద్వారా సుమారు 2 లక్షల పది వేల రూపాయల విలువగల చేతిపంపులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకుగాను వారు చేసిన సహాయమును బట్టి గ్రామంలో చేతిపంపులను ఏర్పాటు చేయగ గ్రామస్తులు,నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని పూల మాలలతో,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి నాయకులు తేలూరి సంజీవరావు, ఇజ్రాయిల్, జీవన్ కుమార్, రాజశేఖర్, సత్యనారాయణ, జైదీప్, మహిళలు పలువురు పాల్గొన్నారు.

# ప్రేమతో ప్రపంచాన్ని జయించిన లోక రక్షకుడు ఏసు

**సత్తుపల్లి, ఏప్రియల్ 18 (ప్రజా జ్యోతి) :** క్రైస్తవుల అత్యంత భక్తిశ్రద్ధల, 40 రోజులు ఉపవాస దీక్ష చేసి శుభ శుక్రవారం పండుగను పట్టణ, మండలంలో అన్ని చర్చిలలో శుక్రవారం ఘనంగా నిర్వహించినారు. పట్టణంలోని జ్యోతి నిలయం చర్చి ఫాదర్ లు కృపాచారి,మోరియో,జాన్ యేసు వారి ఆధ్వర్యంలో సిలువతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరైనారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొని సిలువ యాత్ర సాగించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రేమతో ప్రపంచాన్ని జయించినాడు అని, ప్రపంచ చరిత్రనే తిరగరాసిన మహనీయుడని, విశ్వవ్యాప్తానికి రక్షణ కోసం ఆయన త్యాగం చేసుకొని జీవితాన్ని ముగించారని, మనుషుల చేసిన పాపాల కోసం,మనిషి రూపంలో దేవుడు వస్తాడని నిదర్శనానికి ఆయన చూపించాడని అన్నారు. ఆనాడు ఏసుప్రభువు కొట్టినా,ఉమ్మి వేసినా,ఎదురు తిరగలేదని ఎందుకు కొడుతున్నారు అని కూడా అడగలేదని అన్నారు. అన్ని దేవాలయాలులో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు క్రైస్తవులు



ఉపవాసంతో, ఆయన సిలువ మూడు గంటల వరకు పాటలతో, భక్తిశ్రద్ధలతో,ప్రార్థనలు జరిపించినారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు, మత పెద్దలు,గురువులు పాల్గొన్నారు.

# కొండకోడిమ గుట్టపై గుడ్ ఫ్రైడే నిర్వహణ

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా వేలాదిమంది భక్తులతో, ఏసుప్రభు తన పరివారముతో కలవరి కొండపై ఉన్న విధానాన్ని , కన్నులకు కట్టినట్లుగా ప్రార్థనలతో నిర్వహించినారు. ప్రపంచము మొత్తము కొన యాడే ఈ యొక్క ప్రత్యేక ప్రార్థన మానవాళికి శాంతి సమాధానముల కోసమే ఏ పము ఎరుగని వ్యక్తి అందరికోసం మరణించటము ప్రత్యేక విషయముగా పేర్కొన్నారు. ఆయన మరణం ద్వారానే సర్వమానవాళికి పాపాల నుండి విముక్తి లభించినదని సర్వ మానవాళి శాంతి సమాధానాలతో వెలుగొందాలని అందరి కోసం ప్రాణం పెట్టిన గొప్ప వ్యక్తి ఏసుప్రభుఅని ప్రార్థనలో తెలియజేసినారు. భక్తులు ప్రార్థనలతో పెద్ద ర్యాలీగా బహిరంగ ప్రార్థనలు చేస్తూ పాదయాత్ర చేస్తూ అనేక గ్రామాల నుండి వచ్చిన భక్తులతో ప్రార్థనలతో కీర్తనలతో కొనయాడినారు. జాకబ్ స్కూలు నిర్వాహకులు ఫాదర్ వర ప్రసాద్, బ్రదర్, మాత్యూ, ప్రార్థనలు నడిపించినారు. నిర్వాహకులు సంఘ పెద్దలు అయినా ముత్తమాల ప్రసాద్, మాచర్ల రమేష్, ,దార జాకోబు, దార ప్రసాద్, చల్లా జోజీ,చల్ల రాధాకృష్ణ, అంతోటి. శ్రీను. ప్రారంభ ఉపన్యాసం చేసి అందరిని ఆహ్వానించి భక్తులకు తగు ఏర్పాట్లు చేసినారు. అధ్యక్షులుగా మాజీ సర్పంచ్ ధారా వెంకట్ , అతిథులుగా రెబ్బవరం మాజీ సర్పంచి దాసరి దానేలు, దంతిబోయిన. శ్రీను, కొప్పుల వెంకటేశ్వరరావు, దొంతిబోయిన వీరభద్ర మల్ల. గోవింద రావు. లు పాల్గొన్నారు. ఏర్పాట్లను దారా ప్రసాద్ చల్లా కమలాకర్ చల్లా దాసు ,గండమాల వంశీ దారా స్టాలిన్ ,ఎడ్ల



బాబురావు ,రాయల తిరుపతిరావు మోచర్ల సాయి, బండికోలు జగదీష్ సాలె శ్రీను ,సాలె వెంకటరావు ,చల్లా వర్ధన్ వాడపల్లి రాజు, పిల్లం కోటి, దారా స్టాలిన్ సాంబత్తిన మరియదాసు, జేమ్స్, ,పంతులుగారు కారుమంచి జాను , అబ్రహం, నిర్వాహన లో ఉన్నారు. స్త్రీల నుండి ధార రమణ వాడపల్లి తులసమ్మ ,చల్ల సూరమ్మ ,ఎడ్ల బేబీ, దారా స్వాతి, జూపూడి అన్నమ్మ రాయల ఆరోగ్యం, కృష్ణ లీల ,మోదుగు చంటి తదితరులు సేవలు అందించారు. ఈ కార్యక్రమానికి గన్నవరం నుండి దార దాసు నాగమణి రెండు క్వింటాల బియ్యము సిగ్గుల వెంకట రావమ్మ సిల్వాను తయారుచేసి ఇచ్చినారు అనంతరము వేలాదిమందికి అన్నదాన కార్యక్రమం జరిగినది.





# మండల వ్యాప్తంగా ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**రఘునాధపాలెం, (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని పలు గ్రామాలలో శుక్రవారం క్రిస్టియన్ సోదరులు, చర్చి ఫాదర్లు గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. గుడ్ ఫ్రైడే వేడుకలు ను విచారణ పరిధిలో ఉన్నటు వంటి గ్రామాలు పాపటపల్లి,కోయచిలక, మరియాపురం, వేపకుంట్ల, రఘునాధపాలెం, ఉన్నటువంటి విశ్వాసలు అందరూ కూడా గుడ్ ఫ్రైడే రోజు నిర్వహించే శిలువ యాత్రలో భక్తితో పాల్గొని ఆరోజు ఏసుప్రభు వారు సెలవు మీద పడినటువంటి పాటులను గుర్తు చేసుకోవటం జరిగినది. ఈ సందర్భంగా యేసుక్రీస్తు సిలువ మార్గము కార్యక్రమం పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ శిలువ యాత్రలో ముఖ్య అతిథులుగా క్రీస్తు జ్యోతి కాలేజ్ తల్లాడ ప్రిన్సిపల్ రెవరెండ్ ఫాదర్ కొరివి తోమస్ , కొమరవల్లి జోసెఫ్, ఈ కార్యక్రమంలో పైరబత్తిని ఉపేందర్ సంఘు పెద్దలు తురిగంటి సూర్యం, లాలు, అనిల్, భారత్ మంద బుచ్చిబాబు, నాగేశ్వరరావు, గాజుల కృష్ణారావు, ముత్తయ్య,గ నరసింహారావు, కొండ్రు రాంబాబు, గాజుల గోపాలరావు, అన్ని గ్రామాల ఉపదేశులు అన్ని గ్రామాల విచారణ పెద్దలు, సంఘస్తులు అధిక సంఖ్యలో పాల్గొని సిలువ యాత్రలో పాల్గొని వారి యొక్క పాపాలను నుంచి విముక్తి చేసుకోవడం జరిగినది. క్రిస్టియన్ సోదర సోదరీమణులు, చర్చి పాస్టర్లు, సంఘ విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సజీవ సిలువమార్గం

### కల్లూరు పట్టణ వీధులలో యేసు యొక్క 14 స్థలాల సజీవ యాత్ర ప్రదర్శన

### ప్రభువు నేర్పిన ప్రేమ త్యాగం మరువలేనివి

### కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ

**కల్లూరు, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :** పట్టణంలో అడుగడుగున పులకించిన నేల పవిత్ర శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా కల్లూరు పట్టణంలోని పురవీధులలో ఘనంగా సజీవ సిలువ మార్గం యాత్రను కల్లూరు లిటిల్ ఫ్లవర్ చర్చి విచారణ గురువులు రెవ.ఫాదర్ సురేష్ జోషి ఆధ్వర్యంలో కళ్ళకు కట్టినట్లుగా సజీవ సిలువ యాత్రను పట్టణ పురవీధులలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కల్లూరు పట్టణంలోని గుడ్ ఫ్రైడే సందర్భంగా ఆనాడు యేసుక్రీస్తు 14 స్థలాలను ఆయన పడిన పాట్లు శ్రమలు అనుభవించిన కష్టాలు ధారలై కారిన రక్తము కన్నీటి పర్వతమైన భక్తులు వేలాది సంఖ్యలో కల్లూరు మండలంలోని నలుమూలల నుండి భారీ స్థాయిలో సజీవ శిలువ యాత్రలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు. ఏసుప్రభు అనుభవించిన శ్రమలతో పాటు,ఆయన శిష్యులు యొక్క పాత్ర ఈ లోకానికి రక్షకుడుగా వచ్చి ప్రేమను పంచి దాన్ని సిలువపై మరణించిన సన్నివేశాలను కల్లూరు జాతీయ రహదారిపై అంబేద్కర్ సెంటర్ వద్ద పండేవ స్థలంలో యేసు క్రీస్తును సజీవంగా సిల్వను వేసిన సన్నివేశాన్ని పలువురు సూపర్ లకు కంట కన్నీరు మున్నీరయ్యింది.క్రైస్తవ భక్తులు 40 రోజులపాటు అత్యంత ప్రీతికర భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలతో బాధ రక్షకములు దూరం చేసుకుని ఈ సజీవ శిల్వయాత్రలో పాల్గొని నలభై రోజులపాటు ఉపవాస దీక్షలు ఒక పూట భోజనంతో నిరంతరము భక్తితో ప్రజలు నమ్మకము ఆయన చూపిన ప్రేమ ఆయన ఇచ్చిన అద్భుత కార్యములు అన్నిటికి నిదర్శనంగా తమ కుటుంబాలలోని శాంతిని నింపి అశాంతిని తొలగించాలని అనేక విధాలుగా భక్తులు తమ యొక్క విశ్వాసంతో ఈ తపస్ కాలంలో పాల్గొని గుడ్ ఫ్రైడేలో అత్యంత ప్రతి కరంగా ఏసుక్రీస్తు యొక్క గొప్పతనాన్ని చాటుతూ ఎర్రటి ఎండలో జాతీయ రహదారిపై బహిరంగ సిలువ యాత్ర సాగింది ఈ సన్నివేశాలను చూసిన ప్రతి ఒక్కరు హృదయాలు తల్లడిల్లాయని ఆయన చూపిన ప్రేమ అనురాగము ఎంతో గొప్పవని కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ దేవి అన్నారు. అనంతరం లిటిల్ ఫ్లవర్ చర్చిలో సిలువ సన్నివేశాలతో పాటు సిలువ ఆరాధన మరియు పూజ బలి సాయంత్రం ఐదు గంటల









నుండి రాత్రి 11 గంటల వరకు ఏసుప్రభు యొక్క తిరుద్దేహమును భారీ సంఖ్యలో క్రైస్తవుల పాల్గొని వీధులలో యేసు యొక్క పాటలను గానం చేస్తూ జపాలతోనూ పాటలతో ఊరేగించారు సుమారు 4000 మంది యొక్క సజీవ శిలవయాత్రలో పాల్గొని ఇంత చక్కని ఆదరణ ఇచ్చిన క్రైస్తవ భక్తులందరికీ పాల్గొన్న ప్రతి ఒక్కరికి  కల్లూరు జాతీయ రహదారిపై పోలీసులు ఒక ఆదరణ ప్రజాప్రతినిధుల యొక్క అభిమానము జాతీయ రహదారిపై ఉన్న వివిధ షాపుల వారు క్రైస్తవులకు చల్లని మజ్జిగ అందించడమే కాక వారి యొక్క భక్తి విశ్వాసాన్ని చాటుకున్నారని ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు విచారణ గురువులు సురేష్ జోషి తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ ఫాదర్లు ఆనంద్,విజయ్,కల్లూరు విచారణ సిస్టర్లు,కల్లూరు ప్యారిస్ కమిటీ, మరియాదళం,కల్లూరు విచారణ పరిధిలోని 10 గ్రామాల ప్రజలు భక్తులు ఉపదేశకులు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా

## ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు

(మొదటి పేజీ తరువాయి )

మనందరి బాధ్యత అని, ప్రజలు కూడా బాధ్యతాయుతంగా ఉండాలని మంత్రి తెలిపారు. పనులు నాణ్యతతో పూర్తిచేయాలని అన్నారు. చేపట్టిన పనులు వర్షాకాలం వచ్చే లోగానే పూర్తిచేయాలని, ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. మంజూరు పనులు పూర్తిచేయాలని, కావాల్సిన పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని, నిధులు తెచ్చే బాధ్యత తనదని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ ఖమ్మం నగర అభివృద్ధికి కోట్ల రూపాయలను మంత్రులు మంజూరు చేయించారని, రాష్ట్ర ప్రభుత్వం నుంచే కాకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులు సాధించడం జరిగిందని అన్నారు. చేపట్టిన పనులు నాణ్యతతో, కాలపరిమితితో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం మంత్రి 39వ డివిజన్ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, రాజ్యాంగ పరిరక్షణ యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు,పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ రవికుమార్, కార్పొరేటర్లు మేడారపు వెంకటేశ్వర్లు, కమర్తపు మురళీ, రాపర్తి శరత్, ఇతర కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరా డెయిరీ గేదెల కొనుగోలు పారదర్శకంగా జరగాలి

(మొదటి పేజీ తరువాయి..)

ప్రాజెక్టులో గేదెల కొనుగోలు అనేది కీలకమైన అంశమని, ఈ వ్యవహారం అంతా కూడా అదనపు కలెక్టర్ స్థాయి అధికారి తో పాటు drda,, pd పర్యవేక్షణలో జరగాలని ఆదేశించారు. కొనుగోలు వ్యవహారంలో ఎటువంటి పొరపాట్లు జరిగిన సంబంధిత అధికారిదే బాధ్యత అని స్పష్టం చేశారు. గేదెలు ఎక్కడ, ఏవి కొనుగోలు చేయాలి అనేది లబ్ధిదారుల నిర్ణయానికి వదిలివేయాలని ఆదేశించారు. 20 వేల మంది లబ్ధిదారులు, 40 వేల గేదెలతో డెయిరీ ప్రారంభిస్తున్న నేపథ్యంలో గేదెలకు అవసరమైన గడ్డి పెంపకం, అవసరమైన స్థలం పైన సమీక్ష చేశారు. గేదెలు కొనుగోలు చేసే సమయంలో ఇన్సూరెన్స్ చేయించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో సమావేశాలు నిర్వహించేటప్పుడు అందరినీ ఆహ్వానించాలని, అదనపు ఆదాయం సృష్టించడం, గేదెల సంరక్షణ, పాల సేకరణ, మార్కెటింగ్ తదితర అంశాల అన్నిటి పైన లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. పాల వ్యాపారంలో లబ్ధిదారులకు అవగాహన కలిగించేందుకు ముల్కనూరు, విజయ వంటి డెయిరీ ల సందర్శనకు దశలవారీగా తీసుకువెళ్లాలని అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. డెయిరీ నిర్వహణకు సంబంధించిన పూర్తిస్థాయి



కార్యాలయం, సిబ్బందిని వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. సలహాదారును వెంటనే నియమించాలని కోరారు. డెయిరీ కమిటీ సభ్యులు కనీసంగా వారానికి ఒకసారి సమావేశాలు నిర్వహించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారుల ఇళ్లల్లో గేదెల సంరక్షణకు షెడ్ల నిర్మాణం, పచ్చి, ఎండు గడ్డి లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా సరఫరా చేసేందుకు అవసరమైన ఏర్పాట్ల పైన సమీక్షించారు. గేదెలకు నిరంతరం ఆరోగ్య పరీక్షలు, చికిత్సలు నిర్వహించేందుకు ప్రతి మండలానికి రెండు పశు వైద్య అంబులెన్సులు అందుబాటులోకి తీసుకురానున్నట్టు వివరించారు.

**చెరువులు - పర్యాటక అభివృద్ధికి వెంటనే టెండర్లు పిలవండి**

మధిర, జమలాపురం చెరువులను టూరిజం ప్రాజెక్టులు అభివృద్ధి చేసేందుకు అనుమతులు వచ్చిన నేపథ్యంలో వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం నీటిపారుదల, పర్యటక శాఖ అధికారులను ఆదేశించారు. ఈ చెరువుల పరిధిలో టూరిజం ప్రాజెక్టులో భాగంగా నిర్మించనున్న కాటేజీలు, బోట్స్, మినీ హాల్స్ కు సంబంధించిన డిజైన్లను డిప్యూటీ సీఎం పరిశీలించారు. వీటితోపాటు మాటూరు, ఎనేద్రం, బయ్యారం, కలకోట, చిరుమర్రి, ముత్తారం, చింతకాని చెరువులు,- పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ప్రగతిని ఈ సమావేశంలో సమీక్ష జరిపారు. సమావేశంలో డి ఆర్ డి ఓ  సన్యాసయ్య, సెర్ప్ సరిత, నీటిపారుదల శాఖ అధికారులు %ఎెవ% రమేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇ ఇ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వెదర్ యాప్ ను ప్రవేశపెట్టిన సివిల్ సప్లై కమిషనర్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక సివిల్ సప్లై కమిషనర్  పంట నష్టము మరియు మానవ నష్టము జరగకుండా వెదర్ యాప్ ను ప్రవేశపెట్టినారు. ఈ యాప్ జిల్లాలోని పీపీసీ సెంటర్ల వద్ద ఎప్పుడు వర్షం పడుతుంది ఎన్ని గంటలకు వర్షం పడుతుంది అన్నది సమాచారం కరెక్ట్ గా ఇస్తుంది అందువల్ల రైతులు తగు జాగ్రత్తలు తీసుకొని పంట నష్టం జరగకుండా కాపాడుకోవచ్చును. జిల్లా పౌర సరఫరాల అధికారి, ఖమ్మం  ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగ చేసుకోవాల్సిందిగా కోరి ఉన్నారు. జిల్లా పౌర సరఫరాల అధికారి ఖమ్మం శుక్రవారం పాలేరు తిరుమలాయపాలెం మండలాలలోని పి పి సి సెంటర్లను సందర్శించినారు. జిల్లాలో ఇప్పటి వరకు ఫైన్ రకం: 8646.520 మరియు కామన్ రకం 1982.240 మొత్తం 10628.760 %మీం% ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపినారు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం సన్నరకం దాన్యమునకు ప్రోత్సాహంగా అందించే బోనస్ జిల్లాలో ఇప్పటి వరకు రబీ సీజన్లో 115 రైతులకు 10864.8 %శ్రీం% పంటకు గాను 54,32,400.00 రైతుల ఖాతాలో నగదు పడిందని తెలిపినారు.



## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



**నేలకొండపల్లి, ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి :** మండలం లోని వివిధ గ్రామాలలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలం లోని చెరువుమాధారం లో పాతిమా మాతా దేవాలయం ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. నందిగామ జానీ అనే భక్తుడు ఏసు ప్రభువు వేష ధారణ లో విశేషంగా ఆకట్టుకున్నాడు. ఏసు ప్రభువు ఆనాడు పడ్డ కష్టాలను కళ్లకు కట్టినట్లుగా చూపించారు. ఈ కార్యక్రమంలో విచారణ పాధర్ తొండల ప్రాన్సిస్, పాధర్ బొల్లికొండ జయరాజు, సంఘః పెద్దలు సూరేపల్లి వేణునాధం, నందిగామ సత్యం, సూరేపల్లి ప్రసాద్, నందిగామ రవి, గట్టిగుండ్ల రవి తదితరులు పాల్గొన్నారు. మండలం లోని వివిధ గ్రామాలలో గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు.



# యేసు క్రీస్తు అందరికి ఆదర్శం

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 18, ప్రజా జ్యోతి :** శిలువ పై ఉన్న చివరి క్షణాల్లో కూడా శత్రువులను సైతం క్షమించి తన ప్రేమతత్వాన్ని చాటిన ఏసుక్రీస్తు జీవితం ప్రజలందరికీ ఆదర్శమని ఏలువారిగూడెం బేతేలు ప్రార్థన మందిరం పాస్టర్ నందిగామ అమృత రెడ్డి అన్నారు. మండల పరిధిలో తిరుమలాయపాలెం, పిండిప్రోలు, సుబ్లేడు మాదిరి పురం, బీరోలు, కాకరవాయి, ఏలూవారి గూడెం, గోపాలపురం, మేడిదపల్లి, కొక్కిరేణి, గోపాలపురం పలు గ్రామాల్లో సిఎస్ఐ, ఆర్ సి ఎం, మేదగది బేతేలు ప్రార్థన మందిరాలలో గుడ్ ఫ్రైడే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బేతేలు ప్రార్థన మందిరం చర్చి పాస్టర్ నందిగామ అమృత రెడ్డి మాట్లాడుతూ యేసుక్రీస్తు మానవాళి పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమా హృదయం కలిగి తన బోధనలతో ప్రజలను మంచి వైపు నడిపించారాని తెలిపారు. మనుషుల మధ్య సామరస్యం ఉండాలని, త్యాగనితి కలిగి ఉండాలని, తోటివారికి నిస్వార్థ సేవ చేయాలనే క్రీస్తు బోధనలు అందరూ ఆదర్శంగా తీసుకోవాలని పాస్టర్ అమృత రెడ్డి అన్నారు. గుడ్ ఫ్రైడే ని పురస్కరించుకుని తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చి పాస్టర్ మెరుగు జార్జి బోధిస్తూ ఏ పాపం లేని ఒక పుణ్యాత్ముని రక్తము చిందించబడకుండా మానవాళి పాపాలు క్షమించబడవని క్రీస్తుకు పూర్వమే అనేక గ్రంథాలలో ముందుగా రాయబడినట్లు సర్వ మానవాళి పాపాలను పరిహరించుటకై దేవుడే పరలోక సింహాసనమును వదిలి 2025 సంవత్సరాల క్రితం నరవతారీగా భూలోకంలో జన్మించి సిలువ మరణం ద్వారా రక్త ప్రోక్షణం గావించి సమస్త మానవాళి పాపముల కొరకు ఆయన బలి అయ్యాడని దానికి గుర్తుగా ప్రతి గుడ్ ఫ్రైడే రోజు క్రీస్తు మరణ సందేశాన్ని బోధించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ఆయనను ఆశ్రయించి ముక్తి మార్గాన్ని పొందాలని అన్నారు. క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో తెల్లవారుజాము నుండి ప్రార్థనా మందిరాలలో క్రైస్తవులు ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వివిధ గ్రామాల్లో క్రైస్తవులు పురవీధుల్లో సిలువ మార్గం నిర్వహించారు. శిలువ వేసిన సమయంలో ఏసు ప్రభువు చెప్పిన ఏడు మాటలను ధ్యానం, ప్రార్థన సందేశాలను క్రైస్తవ మందిరంలో పంచుకున్నామని అమృత రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలివారిగూడెం బేతేలు చర్చి పాస్టర్ అమృత రెడ్డి సిస్టర్ ఉమా గ్రే స్, పాల్ రెడ్డి, ఆమోతి రెడ్డి, యోనా రెడ్డి, సంపత్ రెడ్డి, శాంత కుమార్, షద్రక్



స్టీఫెన్ కాలేబ్ అవరోణ్ పవన్ నిఖిల్ డేవిడ్ రాజు ఏలు వారి గూడెం చర్చి సంఘ పెద్దలు తో పాటు తిరుమలయపాలెం సి ఎస్ ఐ చర్చి పాస్టర్ మెరుగు జార్జి, పిండిప్రోలు సిఎస్ఐ పాస్టర్ వేముల ప్రకాశం రిటైర్డ్ పాస్టర్ కామల్ల యోహాన్ , బీరోలు సి ఎస్ ఐ చర్చి పాస్టర్ బి సామేలు , కాకరవాయి సిఎస్ఐ చర్చి పాస్టర్ ప్రవీణ్, చౌటపల్లి చర్చి పాస్టర్ గిద్యోను , సుబ్లేడు సిఎస్ఐ చర్చి పాస్టర్ దత్తం రాజేష్, మేడిదపల్లి సి ఎస్ ఐ చర్చి పాస్టర్ జి రమేష్ , మాదిరిపురం చర్చి పాస్టర్ పరిమళరావు మేద గది ప్రార్థన మందిరం చర్చి పాస్టర్ జాన్ మత్తయి పాస్టర్ పప్పుల యోహాన్ పాస్టర్ టెంకటి ప్రకాశం సంఘ పెద్దలు పప్పుల దానియేలు గోపోజి చిరంజీవి పప్పుల మాణిక్యరావు జమ్మి జైపాల్, తూమాటి అజరయ్య, పదముత్తుం కిరణ్ కుమార్ , తదితరు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలు కాపాడుతున్న ఎస్ఐ జగదీశ్‌ని, దయాకర్ రెడ్డిని విమర్శించడం సరికాదు

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 18, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల కేంద్రం లో గురువారం జరిగిన బిఆర్ఎస్ సన్నాహక సమావేశంలో బిఆర్ఎస్ నేతలు స్థానిక ఎస్ఐ కూచిపూడి జగదీష్, మంత్రి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డిల ను అనుచిత వ్యాఖ్యలతో విమర్శించడం సరైన పద్ధతి కాదని, తిరుమలాయపాలెం జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చావా శివ రామకృష్ణ, రామ సహాయం నరేష్ రెడ్డి, బెల్లం శ్రీనివాస్, పోట్ల కిరణ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాలు తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ కార్యకర్తలపై అనేక తప్పుడు కేసులు పెట్టి భౌతిక దాడులు చేసి నానా ఇబ్బందులు పెట్టి జైలుకు పంపిన విషయాలను మర్చిపోయారా! న్యాయం కోసం పోరాడుతున్న కాంగ్రెస్ అన్నదాతలకు బేడీలు వేసి జైలుకు పంపిన విషయాలు కందాల ఉపేందర్ రెడ్డి మర్చిపోయినట్టు ఉందని వారు గుర్తు చేశారు. గత శాసనసభ ఎన్నికల సందర్భంగా జల్లేపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బానోత్ వెంకన్న పై టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తన అనుచర వర్గంతో జల్లెపల్లి హైస్కూల్ ప్రాంగణంలో గిరిజన మాజీ సర్పంచ్ ని విచక్షణ రహితంగా కులం పేరుతో దూషించి దాడి చేయడం నిజం కాదా ఆనాడు కాంగ్రెస్ కార్యకర్తలపై టిఆర్ఎస్ నాయకులు భౌతిక దాడులకు పాల్పడితే పోలీసులకు ఫిర్యాదు చేయకూడదా ఆనాడు టిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ కార్యకర్తలను ఉక్కుపాదంతో అనగదొక్కారని కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడు వారు చేసిన చిల్లర



రాజకీయాలు చేయటం లేదని చట్టం తన పని తాను చూసుకుంటుందని చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ఎవరు పాల్పడిన పోలీసు వ్యవస్థ చట్టానికి అనుగుణంగా పనిచేస్తుందని అన్నారు తిరుమలాయపాలెం మండలానికి కూచిపూడి జగదీష్ ఎస్సైగా వచ్చిన అప్పటినుండి మండలంలో ముఖ్యంగా సమస్యాత్మకమైన జల్లేపల్లి గ్రామంలో శ్రీరామనవమి రోజు ప్రశాంతంగా దేవుడి పెళ్లి జరుపుకొని ఎలాంటి హడావుడి లేకుండా రాత్రి శాంతియుతంగా ఊరేగింపు చేస్తున్న క్రమంలో సుమారు ఇరువై మంది బిఆర్ఎస్ యువ గుండాలు మద్యం సేవించి వచ్చి శ్రీరాముని ఊరేగిస్తున్న భక్తులపై దాడి చేసి ఆడ, మగ తేడా లేకుండా తలలు పగులగొట్టి కాళ్ళు, చేతులు విరగొట్టి భయంకరమైన బీభత్సం సృష్టించారు. ఈ క్రమంలో ఎస్సై జగదీష్ శాంతి భద్రతలు కాపాడి ఇరు వర్గాలను సమన్వయపరిచి పూర్తి ఆధారాలు సేకరించి బాధ్యులపై చర్యలు తీసుకుని కౌన్సిలింగ్ చేసి ఊరును ప్రశాంత వాతావరణంలోకి తీసుకొచ్చారు. చిన్న చిన్న సందర్భాలను ఆసరా చేసుకుని వ్యక్తిగత సమస్యలకు రాజకీయ రంగుపులిమి యువతను మత్తుకు బానిసలుగా చేసి వీధి గుండాల్లాగా గొడవలు సృష్టించి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చూస్తూ ఊరుకోవాల్నా అని వారు ప్రశ్నించారు. శాంతి భద్రతల విషయంలో పార్టీలకతీతంగా చర్యలు తీసుకొని మండలాన్ని ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్న క్రమంలో ఎస్సై పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను రెచ్చగొట్టే ప్రసంగాలు చేయటం ఎంతవరకు కరెక్ట్ అని వారు బి ఆర్ ఎస్ నాయకుల్ని ప్రశ్నించారు. అంతేకాకుండా మండలంలో పోలీస్ స్టేషన్ కి వస్తున్న ప్రతి సమస్యను తక్షణం పరిష్కరించే నైజం ఎస్సైదని వారు పని చేసే చిత్తశుద్ధిని విమర్శించడం తగదని వారు తెలిపారు. అధికారంలో లేకున్నా వీధి గుండాల్లాగా అయిన దానికి కాని దానికి కాంగ్రెస్ కార్యకర్తలపై భౌతిక దాడులు చేస్తూ ప్రజలని భయభ్రాంతులకు గురి చేస్తున్న సంఘటనలు మీకు కనిపించడం లేదా! అధికారంలో ఉన్న మేము సమన్వయంతో ఓపిక పడుతున్నామని ఈ సమయంలో బిఆర్ఎస్ నేతల ప్రసంగాల్లో కార్యకర్తలను రెచ్చగొట్టి శాంతిభద్రతలకు భంగం కలిగించి ఎస్ఐ కి చెడ్డ పేరు తెచ్చేలా వారు మాట్లాడుతున్నారని ఈ పద్ధతి మార్చుకోవాలని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారికి తగిన సహాయం చేస్తూ వారి సమస్యలను వారి ఎదుటే పరిష్కరించే మృదు స్వభావి తుంబూరి దయాకర్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు సభలో మాట్లాడిన ఏ ఒక్క బిఆర్ఎస్ నాయకుడికి లేదని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఒకటి కొడితే రెండు కొట్టండి అని రెచ్చగొట్టే ప్రసంగాలు కందాల ఉపేందర్ రెడ్డి మానుకోవాలని, కాంగ్రెస్ కార్యకర్తలు గాజులు తొడుకొని లేరని తెగబడితే బిఆర్ఎస్ కార్యకర్తలు ఒక్కరు కూడా మిగలరని, తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందనివారు హెచ్చరించారు. రజతోత్సవ సభ పేరుతో రెచ్చగొట్టే ప్రసంగాలు చేసిన బి ఆర్ఎస్ నాయకులకు ప్రజలే బుద్ధి చెబుతారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

# భూ భారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం



**నేలకొండపల్లి, ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి :** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి చట్టం అమలులోకి తీసుకొచ్చిందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్.పి.శ్రీజ అన్నారు. మండలం లోని చెరువుమాధారం, కొత్తకొత్తూరు, సదాశివాపురం గ్రామాలలో శుక్రవారం రెవిన్యూ గ్రామ సభలను నిర్వహించారు. ఈ సభలను ఆకస్మికంగా పరిశీలించారు. దరఖాస్తు పూర్తి చేసే విధానం ను, రిజిష్టర్ నమోదు ఇతరత్రా వివరాలను హెల్ప్ డెస్క్ వద్దకు స్వయంగా పరిశీలించారు. పలు సూచనలు చేశారు. రైతుల వద్దకు వెళ్లి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...రైతులు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ సభల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ధరణి స్థానంలో భూ భారతి చట్టం ను అమలు లోకి తీసుకొచ్చారని అన్నారు. రైతుకు భూమికి మధ్య బంధాన్ని కాపాడేలా భూ భారతి చట్టం వచ్చిందని అన్నారు. ఈ చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, నిషేధిత భూములు, ఆర్వోఆర్, మార్పులు, చేర్పులు, వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. ప్రతీ ఒక్కరికి సులభంగా అర్థమయ్యేలా గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందని అన్నారు. రికార్డులలో తప్పులు సవరణ కు అవకాశం ఉందని అన్నారు.పెండింగ్ లో ఉన్న సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందని అన్నారు. చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు.ఏభూదార్ కార్డుల జారీ జరుగుతుందని అన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని అన్నారు. గ్రామ రెవిన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని అన్నారు. మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి,ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్ వక్స్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారం చట్టం లో ఉందని అన్నారు. హక్కుల రికార్డులో తప్పుల సవరణ కు, భూమి హక్కులు ఉందని అన్నారు. రికార్డులలో లేని వారు హక్కుల రికార్డులలో నమోదు చేయించుకోవటానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. చెరువుమాధారంలో 168, సదాశివాపురం లో .48, కొత్తకొత్తూరు సభలో 28 దరఖాస్తులు అందించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఇంచార్ ఎం. రాజేశ్వరీ, ఆర్డీవోనర్సింహారావు, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, తహాశీల్దార్ లు వి.వెంకటేశ్వర్లు, తఫజ్జుల్ హుస్సేన్, డిప్యూటీ తహాశీల్దార్ ఇమ్రాన్, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ లు ఆలస్యం మధుసూధన్రావు, బీ.రవి, సోసైటీ మాజీ చైర్మన్ ఈవూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి

### కూసుమంచిలో ముస్లీం, మైనారిటీలు నిరసన ర్యాలీ, మానవహారం



**కూసుమంచిద, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :** రాజ్యాంగ విరుద్ధ వక్ఫ్ సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కూసుమంచి మండల ముస్లిం సమాజం శుక్రవారం మండల కేంద్రమైన కూసుమంచిలో భారీ ప్రదర్శన, మానవహారాన్ని నిర్వహించారు.రాజ్యాంగ విరుద్ధ వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని వక్ఫ్ ముస్లింల హక్కు ఇతరులకు లేదు దీనిపై హక్కు అని వక్ఫ్ అల్లాహ్ ఆస్తి - దీని పరిరక్షకులు ముస్లింలేనని నినదీస్తూ భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్ నందు మానవహారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ముస్లిం మైనారిటీ నాయకులు మౌలానా తల్హారాషిద్, మహమ్మద్ ఆసీఫ్ పాషా మాట్లాడుతూ రాజ్యాం గపరంగా ముస్లింలకున్న మత స్వేచ్ఛను హరిస్తూ వక్ఫ్ ఆస్తులను అన్యా క్రాంతం చేయాలనే ఉద్దేశంతో మరియు వక్ఫ్ ఆస్తులపై ముస్లిమేతరుల ఆధిపత్యానికి తెరలేపి ముస్లిం సమాజాన్ని కించపరిచే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవర్తిస్తుందని, అలాగే తన అనుయాయుల ఆధీనంలో ఉన్న వక్ఫ్ ఆస్తులకు చట్టబద్ధత కల్పించాలనే ఒక దురుద్దేశంతో వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకురావడం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి తగదని అన్నారు. ముస్లింల మత ఆస్తులైన వక్ఫ్ బోర్డు నందు ముస్లిమేతరులను ఎలా నియమిస్తారని సుప్రీం కోర్ట్ ప్రశ్నించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం లో మార్పు రాలేదని, అప్రజాస్వామిక రాజ్యాంగ విరుద్ధ వక్ఫ్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ పిలుపుమేరకు ఈ చట్టాన్ని వెనక్కు తీసుకునే వరకు దేశవ్యాప్తంగా ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు ఇలాగే కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమం నందు మండల ముస్లిం సోదరులు,ముస్లిం పర్సనల్ లా బోర్డు బాధ్యులు మహమ్మద్ ఇబ్రహీం, మహమ్మద్ అక్రమ్, మత పెద్దలు అబ్దుల్ రహీం, హాజీ బొజ్జనియా, మీరా సాహెబ్, జహంగీర్ షరీఫ్, డాక్టర్ అబ్దుల్ జబ్బార్, షేక్ అలీ, షేక్ బాబు, షేక్ హుస్సేన్, షేక్ రఫీ పాల్గొన్నారు.

# ఘనంగా బుర్రా మహేష్ జయంతి వేడుకలు

### కార్యక్రమం లో పాల్గొన్న పోశం నాగార్జున, గ్రామ ప్రజలు



**కుసుమంచి, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండలం చేగొమ్మ గ్రామంలో శుక్రవారం స్వర్గీయ బుర్రా మహేష్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.తొలుత 2015-16 సంవత్సరంలో తనతో పాటు విద్యానభ్యసించిన తోటి సహచర విద్యార్థులు మహేష్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు, పండ్లను పంపిణీ చేశారు.అనంతరం మహేష్ తల్లీ తండ్రులయిన బుర్ర వీరబాబు- జానకమ్మ దంపతులను ఓదార్చారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు, తెలంగాణ బీసీ సంఘ పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ పోశం నాగార్జున మాట్లాడుతు మహేష్ మన మధ్యలో సజీవంగా లేకున్నా ఆయన అవయదానంతో మరో ఐదుగురికి ప్రాణదాతగా నిలిచారని అన్నారు. ఆయన చేసిన త్యాగం గొప్పదని, ఒక పక్క కన్న కొడుకు బ్రెయిన్ డెడ్ అయి అచేతంగా ఉంటే ఎంత భాదగా ఉంటుందో అందరికి తెలుసని, కానీ కొడుకు చనిపోయినా కానీ ఐదుగురికి అవయదానం చేసి చిరంజీవిగా నిలిచే విదంగా చేశారని ఆయన త్యాగాన్ని గుర్తు చేశారు.మహేష్ కు ఎప్పటికి మరణం లేదని ఆయన అమరుడని కొనియాడారు. చెగోమ్మ గ్రామం పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందాన్నారు.గ్రామం లో పదవ తరగతి స్నేహితులంతా కలిసి గ్రామం లో బుర్ర మహేష్ పేరుమీద గ్రామ ప్రజలు సేదతీరటానికి 15 బల్లాలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. మహేష్ కుటుంబానికి మేమంతా అండదండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో2015-2016 10 వ తరగతి విద్యార్థులు, తెలంగాణ బీసీ సంఘం పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ పోశం నాగార్జున, గ్రామ ప్రజలు, చిన్నారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సార్ కు కృతజ్ఞతలు

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మొదటి విడత డబ్బులు విడుదల

### ఇంచార్జ్‌ని సన్మానించిన లబ్ధిదారులు



**కూసుమంచి, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :** ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చిన మాటను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి, నిర్మాణం చేసిన కొద్ది రోజులకే మొదటి విడత డబ్బులు విడుదల చేసిన రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా కూసుమంచి మండలం ధర్మతండాను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి 16మంది లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేశారు. ఈ మేరకు లబ్ధిదారులు లెంటల్ లేవల్ ఇండ్లు నిర్మాణం చేయగా వారందరికి బుధవారం మొదటి విడత రూ.1లక్ష చొప్పున విడుదల చేశారు. దీంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఇండ్ల నిర్మాణం పూర్తి కాకుండానే మొదటి విడత డబ్బులు విడుదల చేయడం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట మీద నిలబడే ప్రభుత్వమని కొనియాడారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో పాటు మొదటి విడత డబ్బులను సమయానుకులంగా విడుదల చేసిన రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి లబ్ధిదారులు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

**క్యాంప్ ఇంచార్జ్ భీమిరెడ్డిని సన్మానించిన లబ్ధిదారులు**

ధర్మతండా గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మొదటి విడత డబ్బులు అకౌంట్లలో జమకావడంతో ఆ లబ్ధిదారులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డిని ఘనంగా సన్మానించారు. కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో శ్రీనివాస్ రెడ్డి ని శాలువాతో సన్మానించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు సహకరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డికి, కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్తియా సేట్రామ్ నాయక్, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, గ్రామస్తులు భద్రు నాయక్, సురేష్ నాయక్, సురభి నాయక్, నాగేశ్వరావు నాయక్, బానోత్ కళావతి, తారాచంద్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ చట్టాన్ని యధావిధిగా ఉంచాలి

### తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వీరవెల్లి నాగేశ్వరరావు



**కూసుమంచి, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :** ముస్లిం మనోభావాలు దెబ్బతీసే విధంగా వక్ఫ్ చట్టాన్ని సవరణ చేసి వారికి ఉన్నటువంటి ఆత్మగౌరవంతో సమానమైన వక్ఫ్ బోర్డును కాపాడుకుంటారు. ముస్లిం మసీదులకు, మదర్సాలకు ముస్లిం నిరుపేదలకు ఉపయోగపడే విధంగా ఉన్నటువంటి ఆస్తులను కాజేసేందుకు బిజెపి కుట్రగా వక్ఫ్ ఆస్తులను ఆదాయానికి కట్టబెట్టేందుకు సవరణ చేసి ఆ చట్టాల్లో ముస్లిం ఇతరులను చేర్చే విధంగా వారు తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమ రూపంలో రోడ్డుపైకి వచ్చినటువంటి ముస్లిం కులాల నాయకులు చేసినటువంటి ఉద్యమ పట్టుమను సుప్రీంకోర్టు గుర్తించి ఏదైతే వక్ఫ్ సవరణ బిల్లును చేస్తున్నారు. దానిపైన స్టే విధించడం చాలా సంతోషకరమని వీరవెల్లి నాగేశ్వరరావు మీడియా సమావేశంలో మాట్లాడారు.